http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 30 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా

## రియల్టర్ల ఆగడాలకు చెక్!

- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు కొత్త పాలసీ సిద్ధం!
- మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో మార్ట్‌గేజ్ ఆస్తులు వెనక్కు
- పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్‌ను తనిఖీ చేసి ఓసీ జారీ
- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు యూఎల్‌బీల బాధ్యత




**హైదరాబాద్**

హైదరాబాద్‌లో నగర జనాభా పెరుగుతున్నందున కుప్పలు కుప్పలుగా అపార్ట్‌మెంట్‌లు పుట్టుకొస్తునే ఉన్నాయి. ఇలా కట్టిందే ఆలస్యం అలా కొనుగోలు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది పలు మోసాలకు పాల్పడుతున్నారు. భవనంలో మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో పురపాలక సిబ్బంది సాయంతో మార్ట్‌గేజ్ ఆస్తులను విడిపించుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఓ బిల్డర్ హైదరాబాద్‌లో ఈ తరహా మోసానికి పాల్పడ్డాడు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం కుదరదని తెలిపింది. ఇలాంటి మోసాలు ఎక్కువగా పుర, నగర పాలికల్లో ఉండే దిగువ స్థాయి అధికారులు, కొందరు బిల్డర్లు కుమ్మక్కై చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మార్ట్?గేజ్? విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పలు సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఈ విధానాన్ని మొదట హైదరాబాద్?లోని మహానగర పరిధిలో చేయనున్నట్లు తెలుస్తోంది. దీన్ని ఒకటి, - మిగతా 3లో



## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన




## పలు జిల్లాల్లో భారీ వర్షం



- మేడారం దర్శనానికి వచ్చిన కారుడ్రైవర్ గల్లంతు
- మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురికి గాయాలు..వాగు దాటుతూ ఆదివాసీ మహిళ మృతి

**మంచిర్యాల/ములుగు/ఖానాపూర్**

తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ములుగు జిల్లాలో భారీ వర్షం కారణంగా పలు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ఏజెన్సీ గ్రామాలకు బాహ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వాజేడు మండల పరిధిలోని ఇసుక వాగు డైవర్షన్ రహదారిపై ప్రవహిస్తుండటంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు వాగు ఆవతలి వైపున ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 10 మీటర్లకు చేరుకుంది. ? మేడారం సమ్మక్క, సారలమ్మల దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కారు డ్రైవర్ తిమ్మయ్య జంపన్నవాగులో వరద ఉధృతికి గల్లంతయ్యాడు. వెంకటాపురం(కె) మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టులోకి సామర్థ్యానికి మించి వరద చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి దిగువకు - మిగతా 3లో



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

## 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- 3లోగా ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ 100% పూర్తిచేయాలి
- పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు
- ఏఎస్డీ జాబితా తయారీలో బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ




**హైదరాబాద్**

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్‌ఐఆర్ ప్రక్రియ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఎస్‌ఐఆర్ ప్రక్రి య పురోగతి, డిజిటలైజేషన్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడు తూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఐదు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, ఆగస్టు 3లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 76% డిజిటలైజేషన్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 90% వరకు పూర్తయిందని, ఖానాపూర్, బాలొండ, - మిగతా 3లో

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్



యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

**రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్**

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు.

"ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

**కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్**

కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్? ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

**గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష**

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## 'ఎన్నిసార్లు చెప్పాలి'

# జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ భారత్‌లో అంతర్భాగమే




జమ్మూకశ్మీర్‌పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఓ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్‌ను షేర్ చేస్తూ, "నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి" అనే క్యాప్షన్‌ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్?స్టా పోస్టులో "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్? కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది" అని తేల్చిచెప్పింది.

"ప్రస్తుతం పాకిస్థాన్? అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్?లో ఉన్న జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్?లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

**ఫ్యాక్ట్ చెక్?**

భారత విదేశాంగ శాఖ తన ఎక్స్? ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్? తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్ భారత్?లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్? 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్?కు? పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్? అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్?వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు.

ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్? ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్?తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్?కోట్?, మిర్పూర్? ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

**పీఓకేలో నిరసనలు**

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, నిరసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ), అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్? వైపు మార్చ్?కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్? 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్?కోట్?లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్? పాకిస్థాన్? అధికారులను కోరింది.

# విద్యార్థులపై వేధింపులు ఆగకపోతే మళ్లీ ఉద్యమం




నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై నిరసనలు తెలిపిన విద్యార్థులపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వెంటనే నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే త్వరలోనే మరోసారి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిసా మని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. దిల్లీ విమానాశ్రయం వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తమ భవిష్యత్తు, హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్, పెలెట్ గన్స్ వంటి చర్యలు తీసుకోవడం తీవ్రంగా ఖండించారు. జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం జరిగిందని అభిజీత్ దీప్కే ఆరోపించారు. వారిని ఉగ్రవాదుల మాదిరిగా పెల్లెట్ గన్స్?తో లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటివి చేయకూడదని, విద్యార్థులు తమ భవిష్యత్, హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం తగదని తెలిపారు. ఇలాగే వేధించడం కొనసాగిస్తే మళ్లీ ప్రజల్లోకి వెళ్లి ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. మరోసారి ఆందోళన చేపడతారా? అనే ప్రశ్నకు స్పందించిన దిప్కే, ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తప్పకుండా మరో ఉద్యమం ఉంటుందని చెప్పారు. అది త్వరలోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జెన్-జెడ్ యువతపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై దిప్కే స్పందించారు. ఆమె వ్యాఖ్య లను ఎవరు సీరియస్‌గా తీసుకుంటారని కొట్టిపారేశారు. మరోవైపు జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన సీజేపీ నిరసనలు, చలో సంసద్ సందర్భంగా రాళ్లతో నిండిన ట్రక్కు కనిపించడంపై దిల్లీ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. సోషల్? మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ లారీకి నిరసన కార్యక్రమాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు. వాటికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం, వివాదాస్పదంగా మారిన ట్రక్కును జులై 16న జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కేసులో స్వాధీనం చేసుకున్నారు. ఈఈసీఓ వ్యాన్?ను ట్రక్కు ఢీకొనడం వల్ల ఆరుగురు గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్?లో ఎఫ్?ఐఆర్? నంబర్ 65/2026 నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ట్రక్కును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న ట్రక్కును చట్టపరమైన ప్రక్రియలో భాగంగా, భద్రత దృష్ట్యా మొదట సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తగినంత స్థలం లేకపోవడం వల్ల తాత్కాలికంగా బయట పార్క్ చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-



విద్యార్థులపై జరిగిన పోలీసు దాడికి సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయటంతోపాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని ప్రధాని మోదీని కోరారు. దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన రాహుల్‌గాంధీ, సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు జరిపిన వారంతా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే పనిచేస్తారని రాహుల్ ఆరోపించారు. అయితే, దెబ్బలు తిన్న ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం జరిగేలా కచ్చితంగా చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులపై జరిగిన దాడులకు సంబంధించి తమ దగ్గర ఫోటోలు, వీడియోలన్నింటినీ సేకరించామన్నారు. మరోవైపు, లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయితే బీజేపీ, ఆర్?ఎస్?ఎస్ లేదా మరెవరికీ తాను ఎప్పటికీ క్షమాపణలు చెప్పబోనని రాహుల్ తేల్చిచెప్పారు. సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

"జులై 25న కొన్ని ప్రశ్నలు సంధిస్తూ హోంమంత్రి అమిత్‌షాకు నేను లేఖ రాశా. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకపోతే ఎవరు ఆ పని చేశారని అడిగా. విద్యార్థులపై దాడికి అమిత్‌షా బాధ్యులని నేను చెప్పా. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. అయితే, ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే దిల్లీ వీధుల్లో విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ గన్ తగిలి ఒక యువకుడి కన్ను కోల్పోవాల్సి వచ్చింది. పెల్లెట్ గన్ తగిలి గాయమైనట్లు ఎయిమ్స్ మెడికల్ సర్టిఫికెట్ చూశా. అత్యంత దారుణంగా ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు."

**'ఫేషియల్ రికగ్నిషన్, బజరంగ్ దళ్ దాడులకు పాల్పడుతున్నారు'**

మరోవైపు, శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని రాహుల్? పేర్కొన్నారు. హోం మంత్రి, ఆయన భావజాలం కలిగిన వారు తెరవెనుక ఉండి ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. "వారు 'ఫేషియల్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) సాంకేతికతను వాడుతున్నారు, విద్యార్థులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా బజరంగ్ దళ్‌ను వారిపై ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నాను. ఈ విషయంపై అందరి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నా. ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోందన్న విషయం ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకూ తెలియాలని నేను కోరుకుంటున్నా. వీరు మన పిల్లలు, మన భవిష్యత్తు. వారిపై దాడి చేయడం, బెదిరించడం, కొట్టడం లేదా కనీసం వారిని తాకడం కూడా ప్రభుత్వానికి తగదు. విద్యార్థులు ఎలాంటి నేరమూ చేయలేదు. ఒకవేళ వారు ఏదైనా నేరం చేసి ఉంటే, వారు నేరం చేశారని, వారికి శిక్ష పడాలని చెప్పే మొదటి వ్యక్తిని నేనే అయ్యేవాడిని. కానీ ఈ యువతీయువకులు ఏ తప్పు చేయలేదు" అని రాహుల్? గాంధీ పేర్కన్నారు.

**'నా మైక్‌ను మాత్రమే ఆపగలరు'**

అంతకుముందు కూడా, పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో తాను మాట్లాడకుండా బీజేపీ అడ్డుకుందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ప్రసంగంలో దిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను ప్రస్తావించినట్లు చెప్పారు. అందుకు హోంమంత్రి అమిత్ షానే బాధ్యుడని పేర్కొన్నట్లు రాహుల్ చెప్పారు. అధికార పక్ష సభ్యులు తన మైక్‌ను మాత్రమే ఆపగలరు కానీ విద్యార్థుల ప్రతిధ్వనిని ఆపలేరంటూ ఎక్స్ పోస్టులో రాహుల్ పేర్కొన్నారు.

## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!**

**నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్**

**హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?**

ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి ఆస్పత్రికి చేరడం ఆలస్యమై ప్రాణాలు పోయే పరిస్థితులకు త్వరలోనే చెక్ పడబోతోంది. నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్ సిద్ధమవుతోంది. హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చుతో, హెలిప్యాడ్‌తో పనిలేకుండా నేరుగా ఇళ్ల పైకప్పుల పైనే ఈ 'గాలి మోటారు' ల్యాండ్ కాగలదు. 2028 నాటికి రానున్న ఈ విద్యుత్ విహంగం కథేంటో ఇప్పుడు చూద్దాం. చెన్నై వంటి మహానగరాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు కూడా గమ్యస్థానాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారంగా గాల్లో ప్రయాణించే విద్యుత్ ఎయిర్ అంబులెన్స్‌ను చెన్నై ఐఐటీ ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న 'ది ఇ ప్లేన్ కంపెనీ' స్టార్టప్ నిపుణులు రూపకల్పన చేశారు. ఐఐటీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సత్యా చక్రవర్తి నేతృత్వంలో రూపొందుతున్న ఈ విద్యుత్ విమానానికి సంబంధించి, ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అనుమతులు లభించాయి.

**ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు**

భారత్‌లోని పలు నగరాల్లో ఇప్పటికే ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు ఉన్నాయి. అయితే అవన్నీ హెలికాప్టర్లు లేదా చిన్న సైజు విమానాలు. కానీ ది ఇ-ప్లేన్ కంపెనీ తయారు చేస్తోంది విద్యుత్ విహంగం కావడం గమనార్హం. హెలికాప్టర్‌ను అంబులెన్స్‌గా వాడితే లక్షల్లో ఖర్చు అవుతుంది. ఇది విద్యుత్‌తో నడవడం వల్ల ఛార్జీలు, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. హెలిప్యాడ్, ఎయిర్‌స్ట్రిప్‌తో పనిలేదు. ఉన్న చోటు నుంచే నిలువుగా పైకి లేవడం, కిందకు దిగడం దీని ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల దూరం వెళ్లే ఈ విహంగంలో 750 కిలోల లిథియం-అయోడిన్ బ్యాటరీ ఉంటుంది. పైలట్‌తో పాటు రోగి, నర్స్ వెళ్లేలా డిజైన్ చేశారు. అలాగే ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా ఎయిర్ టాక్సీని సిద్ధం చేస్తున్నారు. భవనాల పైకప్పులపై కేవలం 5వేల చదరపు అడుగుల స్థలం ఉంటే ఇవి సులభంగా ల్యాండ్ కాగలవు. ప్రస్తుతం ఐఐటీ తయ్యూర్ క్యాంపస్‌లో ప్రయోగ పరీక్షలు జరుపుకొంటున్న ఈ గాలి మోటరు, అన్ని అనుమతులు పూర్తయి 2028 నాటికి అందుబాటులోకి రానుంది. "ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ నమూనాను రూపొందిస్తున్నాం. దాని భాగాలను సమీకరిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ అథారిటీ నియంత్రణ నిబంధనలను మేరకు ఇందులో ఎగిరే ఎత్తు, శిక్షణ, భద్రతా విధానాలు, ల్యాండింగ్ ప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పాటిస్తున్నాం. ఈ ఎయిర్ టాక్సీని రిమోట్‌గా ఆపరేట్ చేస్తారు. అయితే, ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ, ఎయిర్ అంబులెన్స్ రెండింటినీ అభివృద్ధి చేస్తున్నాం. అయితే, తొలుత ఎయిర్ అంబులెన్స్‌ను అభివృద్ధి చేస్తాం. దీనిలో ఒక పైలట్, రోగి, శిక్షణ పొందిన నర్సుతో సహా ముగ్గురిని తీసుకువెళ్లేలా రూపొందిస్తాం. ఇక, ఎయిర్? టాక్సీ విషయానికొస్తే, అందులో ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా రూపొందిస్తున్నాం. ఒక సంవత్సరంలోగా, ఎయిర్ అంబులెన్స్, ఎయిర్ టాక్సీ డిజైన్‌ను పూర్తి చేసి, దానిని భారత పౌర విమానయాన సంస్థ (సివిల్ ఏవియేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) ద్వారా పరీక్ష కోసం పంపుతాం. వారు ఆమోదం తెలిపిన తర్వాత, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం"

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్**

అయితే, ఈ-ప్లేన్ డిజైన్ కోసం 2023లోనే ధ్రువీకరణ పత్రాలను పొందామని, ఈ-ప్లేన్ టాక్సీ ఆపరేటర్లకు అందించే శిక్షణ, విమానాల పైలట్లకు అందించే శిక్షణ మాదిరిగానే ఉంటుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. అయితే, ఈ టాక్సీల మరో ప్రత్యేకత ఏమిటంటే, రన్‌వే లేని ప్రదేశం నుంచి కూడా నేరుగా టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా ఈ-ప్లేన్ టాక్సీ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సంపాదకీయం

# పీఓకేలో ఏం జరుగుతోంది

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతోన్న ప్రజా ఆందోళనలతో పాక్ ఆక్రమిత కశ్మీర్ అట్టుడుకుతోంది. ఎన్నికలను బహిష్కరిస్తూ చేపట్టిన ఉద్యమం ఉద్రిక్తంగా మారింది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన లాంగ్ మార్చ్‌కు ముందు భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో కనీసం 20 మంది నిరసనకారులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించి, గాల్లోకి కాల్పులు జరిపాయి. అయినప్పటికీ జనం వెనక్కి తగ్గలేదు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్యమాన్ని ఉక్కుపాదం అణచివేయడానికి దాయాది చేయని ప్రయత్నం లేదు. పీఓకేలో ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన స్థానికులపై క్రూరత్వానికి పాల్పడుతోంది. ముజఫర్‌పూర్ లాంగ్ మార్చ్‌కు ముందు నిరసనకారులపై పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో గత 24 గంటల్లో కనీసం 20 మంది కశ్మీరీలు మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. రావల్‌కోట్‌లోని డ్రైక్ వద్ద నిరసనకారులను పాక్ బలగాలు లక్ష్యంగా చేసుకోవడంతో హింస చెలరేగినట్లు సమాచారం. ఎన్నికలను బహిష్కరణకు పిలుపునిచ్చిన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) కోర్ కమిటీ సభ్యుడు, అధికార ప్రతినిధి ఉమర్ నజీర్ కశ్మీరీ సోదరుడు ఉస్మాన్ నజీర్‌తో సహా 20 మందిని భద్రతా దళాలు హతమార్చినట్లు వర్గాలు తెలిపాయి. దీంతో జూన్ 5 నుంచి పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 80కి చేరుకుంది.గుమిగూడి ఉన్న నిరసనకారులపై భద్రతా దళాలు కాల్పులు జరపడంతో మృతదేహాలు రోడ్లపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. పీఓకే ఇన్‌ఫ్లూయెన్సర్ అఖీల్ భాయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. మాకు అండగా నిలబడాలని వేడుకున్నాడు. “మిత్రులారా మా పరిస్థితులు చాలా దయనీయంగా మారాయి... రావల్‌కోట్ మృతదేహాలతో, గాయపడినవారితో నిండిపోయింది.. దేవుడి కోసం, ఈ క్షణంలో మాకు అండగా నిలబడండి.. దయచేసి, మాకు తోడుగా ఉండండి” వేడుకున్నాడు.తృటిలో నేను ప్రాణాలతో బయటపడ్డాను. నా ప్రాణాల గురించి ఇక చింతలేదు.. ఎంతో మంది సోదరులు అమరులైన తర్వాత నేను మీముందుకు వచ్చి చేతులు జోడించి వేడుకుంటున్నాను.. దయచేసి కొంచమైన విచక్షణతో ఆలోచించండి.. ఈ వీడియోను చూస్తున్న అంతర్జాతీయ మీడియాను విజ్ఞప్తి చేసేది ఒకటే.. దయచేసి మాకు మద్దతు ఇవ్వండి. మేము ప్రశాంతమైన ప్రజలం.. లెక్కలేనన్ని మృతదేహాలు, లెక్కలేనంత మంది గాయపడ్డారు. మృతదేహాలను మా భుజాలపై మోసి మోసి అలసిపోయాం” అని ఆవేదన వ్యక్తం చేశాడు.పీఓకేలో ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చి, ఉద్యమాన్ని నడిపిస్తున్న జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నాయకులను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. సోమవారం నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలుకాగా.. భద్రత కోసం 14 వేల మందికిపైగా సైనికులను పీఓకేలో ఇస్లామాబాద్ మోహరించింది. అంతేకాదు, పలు ప్రాంతాల్లో స్నైపర్లను మోహరించగా.. ఆందోళనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు నిజమైన తూటాలు, లాంగ్ రేంజ్ టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.ఐఏఎన్ఎస్ నివేదిక ప్రకారం.. గత కొన్నివారాల నుంచి నిరసనలు జరుగుతున్న ఈ ప్రాంతంలో అసమ్మతిని ఉక్కుపాదం అణచివేయడానికి ఆందోళనకారులపై కాల్పులు జరపాలని భద్రతా దళాలను ఆదేశించారు. పీఓకే ప్రజలపై బలప్రయోగంతో పాటు ఇంటర్నెట్, మొబైల్ సేవలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. ఆ ప్రాంతంలోని అనేక చోట్ల విద్యుత్, నీటి సరఫరాను కూడా నిలిపివేశారు.పీఓకే స్థానిక అసెంబ్లీలోని 53 స్థానాలకు గానూ 45 సీట్లకు ఆగస్టు 10 వరకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 8 స్థానాలకు మహిళలు, టెక్నోక్రాట్స్, మతపెద్దలను నామినేట్ చేస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై భారత్ స్పందించింది. పీఓకేలో జరుగుతోన్న మానవహక్కుల ఉల్లంఘనలను బయట ప్రపంచానికి తెలియకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో భాగమే ఈ ఎన్నికల నాటకని భారత్ మండిపడింది. ఆక్రమిత ప్రాంతం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తీవ్ర స్థాయిలో దాయాదిపై విమర్శలు గుప్పించారు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో స్థానిక అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయనే వార్తలను మనం చూశాం.. జమ్మూ కశ్మీర్, లడక్ సహా బలవంతంగా పాక్ ఆక్రమించుకున్న భూభాగం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అక్కడ జరుగుతున్న ఎన్నికల తతంగం ఇస్లామాబాద్ ఆక్రమణలను కప్పిపుచ్చుకోవడం, తీవ్ర మానవహక్కుల ఉల్లంఘనల వంటి అకృత్యాలను బయటి ప్రపంచానికి తెలియకుండా చేసే ప్రయత్నమే. ఆర్థిక వనరుల దోపిడీ, ప్రాథమిక హక్కులు హరించడం, అణచివేత వంటి వాటి ఫలితమే ఇటీవల అక్కడ జరుగుతున్న ఉద్యమం” అని రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు మైనారిటీలు, వారి సాంస్కృతిక హక్కుల పరిరక్షణలో ఆ దేశానిది అత్యంత చెత్తన రికార్డు.. అలాంటి వారు చేస్తోన్న వ్యర్థ ప్రయత్నాలను మరింత నకిలీవిగా కనబడేలా చేస్తాయి”అని ఆయన అన్నారు. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జులై 27వ తేదీన మిర్పూర్ డివిజన్‌లోని 13 సీట్లకు పోలింగ్ ముగిసింది. ముజఫర్‌బాద్ డివిజన్‌లోని 9తో పాటు శరణార్థులకు కేటాయించిన 12 సీట్లకు ఆగస్టు 2, పూంచ్ డివిజన్‌లోని 11 స్థానాలకు ఆగస్టు 10న పోలింగ్ నిర్వహిస్తారు.

# రాజ్యాంగమే సర్వోన్నతం..

## ప్రభుత్వానికైనా, అధికారులకైనా అంతిమ అధికారం రాజ్యాంగానిదే!



ప్రజాస్వామ్య వ్యవస్థ మూడు ప్రధాన స్తంభాలపై నిలబడి ఉంటుంది. శాసన వ్యవస్థ చట్టాలను రూపొందిస్తుంది. కార్యనిర్వాహక వ్యవస్థ వాటిని అమలు చేస్తుంది. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని, చట్టాలను పరిరక్షిస్తూ అన్ని వ్యవస్థలు తమ పరిధిలో పని చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ మూడు వ్యవస్థలలో ఏ ఒక్కటి కూడా తన పరిధిని దాటి వ్యవహరించినా ప్రజాస్వామ్య సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే భారత రాజ్యాంగ నిర్మాతలు చట్టబద్ధమైన (రూల్ ఆఫ్ లా) పాలన అనే సూత్రాన్ని ప్రజాస్వామ్యానికి ప్రాణంగా భావించారు. తెలంగాణ హైకోర్టులో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వ్యవహారానికి సంబంధించిన పరిణామాలు పరిపాలనా వ్యవస్థలో రాజ్యాంగబద్ధ బాధ్యతలపై దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం, కోర్టు ధిక్కరణ విచారణలను సైతం పట్టించుకోకపోవడం, న్యాయస్థానం వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి వంటి అంశాలు కేవలం ఒక అధికారి వ్యక్తిగత వ్యవహారంగా కాకుండా మొత్తం పరిపాలనా వ్యవస్థ బాధ్యతను ప్రశ్నించే పరిస్థితిని సృష్టించాయి.

భారతదేశంలో ఏ అధికారి అయినా, ఏ ప్రభుత్వం అయినా, ఏ సంస్థ అయినా రాజ్యాంగం కంటే గొప్పది కాదు. ప్రతి ఒక్కరూ ప్రధానంగా గుర్తుంచుకోవలసిన విషయమిది. ప్రభుత్వం జారీ చేసిన ఒక ఉత్తర్వు (జీవో) ద్వారా ఏర్పడిన సంస్థకు చట్టానికి అతీతమైన అధికారాలు లభించవు. జీవో అనేది శాసనసభ చేసిన చట్టానికి లోబడే ఉంటుంది. ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా న్యాయస్థానాల అధికారాలు, చట్టబద్ధమైన శాఖల అధికారాలను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడితే అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మారుతుంది.

రాజ్యాంగంలోని అధికరణం-141 ప్రకారం సుప్రీంకోర్టు ప్రకటించిన న్యాయసూత్రాలు దేశంలోని అన్ని కోర్టులకు, ప్రభుత్వ అధికారులు కట్టుబడి ఉండాలి. అధికరణం-144 ప్రకారం దేశంలోని ప్రతి సివిల్ సర్వెంట్, న్యాయాధికారి సుప్రీంకోర్టుకు సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. ఇదే సూత్రం హైకోర్టుల తీర్పుల విషయంలో కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ అధికారి హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి అమలు చేయాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత కలిగి ఉంటారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ఒక ఆదేశం ఇచ్చిన తర్వాత దానిని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం ప్రభుత్వ అధికారికి ఉండదు. తప్పకుండా అమలు చేయడం విధి. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ ఆదేశాలు, పరిపాలనా సౌలభ్యం ఏ కారణంతోనైనా కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం ప్రజాస్వామ్య వ్యవస్థనే బలహీనపరుస్తుంది. కోర్టు ధిక్కరణ చట్టం-1971 ప్రకారం కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయకుండా ఉండటం సివిల్ ధిక్కరణగా పరిగణనలోకి వస్తుంది. ఈ చట్టం ఉద్దేశం అధికారులను శిక్షించడం మాత్రమే కాదు, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటం. ఎందుకంటే కోర్టు తీర్పులు అమలుకాకపోతే న్యాయం కేవలం కాగితాలకే పరిమితమవుతుంది.

సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నది. ప్రభుత్వ అధికారులు చట్టానికి అతీతులు కాదని, అధికారంలో ఉన్న వ్యక్తులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ఆ అధికారి బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం పదేపదే స్పష్టం చేసింది. ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ పాలనను బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించింది.

సివిల్ సర్వెంట్ అంటే రాజకీయ నాయకుడి ప్రతినిధి కాదు, రాజ్యాంగ ప్రతినిధి. అందుకే ఆల్ ఇండియా సర్వీస్ (కండక్ట్) రూల్స్, 1968 ప్రకారం ప్రతి అధికారి నిజాయితీ, నిష్పాక్షికత, చట్టబద్ధతతో వ్యవహరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. సేవా నియమాలు అధికారికి అధికారం ఇవ్వడమే కాదు, ఆ అధికార వినియోగానికి స్పష్టమైన పరిమితులను కూడా విధిస్తాయి. చట్టం అనుమతించిన మేరకే చర్యలు తీసుకోవాలి. చట్టం ఇవ్వని అధికారాన్ని స్వయంగా సృష్టించుకోవడానికి అవకాశం లేదు. హైడ్రా వంటి సంస్థల విషయంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఒక జీవో ద్వారా ఏర్పాటు చేసిన సంస్థకు చట్టబద్ధమైన రెవెన్యూ అధికారాలపై పూర్తి ఆధిపత్యం ఉండదు. భూఆక్రమణల విషయంలో సంబంధిత చట్టాలు, రెవెన్యూశాఖ అధికారాలు, సహజన్యాయ సూత్రాలు అన్నీ పాటించాల్సిందే. నోటీస్ ఇవ్వకుండా, వినతులు వినకుండా, కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి పరిపాలనా చర్యలు తీసుకోవడం రాజ్యాంగపరంగా నిలబడటం కష్టం.

ఇటువంటి సందర్భాల్లో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏమిటంటే ప్రభుత్వ మద్దతు ఉన్నదనే భావనతో అధికారులు తమ అధికార పరిధిని దాటి వ్యవహరించడం. రాజకీయ నాయకత్వం మారుతుంది. ప్రభుత్వాలు మారుతాయి. కానీ సివిల్ సర్వెంట్ మాత్రం రాజ్యాంగానికి విధేయుడిగా కొనసాగాలి. అధికారికి రక్షణ కల్పించేది రాజకీయ నాయకత్వం కాదు, చట్టబద్ధమైన విధి నిర్వహణ మాత్రమే.

భారతదేశ పరిపాలనా చరిత్రలో ఎన్నో సందర్భాల్లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. నేను ప్రభుత్వ ఆదేశాలు పాటించాను అనే కారణం కోర్టు ధిక్కరణకు రక్షణ కాదని పలు తీర్పులు పేర్కొన్నాయి. చట్టవిరుద్ధమైన ఆదేశాన్ని అమలు చేయకుండా ఉండటం కూడా ఒక ప్రభుత్వ అధికారి విధిలో భాగమే. భారత రాజ్యాంగం హైకోర్టులకు కేవలం వివాదాలను పరిష్కరించే అధికారాన్ని మాత్రమే ఇవ్వలేదు. అధికరణం- 215 ప్రకారం ప్రతి హైకోర్టు ఒక కోర్ట్ ఆఫ్ రికార్డ్. అంటే తన గౌరవాన్ని, తన ఆదేశాల అమలును కాపాడుకొనే స్వతంత్ర అధికారాన్ని కలిగి ఉంటుంది. కోర్టు ధిక్కరణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొనే అధికారం కూడా ఈ రాజ్యాంగ నిబంధన నుంచే ఉద్భవిస్తుంది. ఇది వ్యక్తిగతంగా న్యాయమూర్తి ప్రతిష్ఠను కాపాడేందుకు కాదు, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించేందుకు.

కోర్టు ఒక ఉత్తర్వు ఇచ్చిన తర్వాత ప్రభుత్వ అధికారి దానిని అమలు చేయకుండా పదేపదే నిర్లక్ష్యం చేస్తే, అది ఒక వ్యక్తిపై జరిగిన అన్యాయం మాత్రమే కాదు, మొత్తం రాజ్యాంగ వ్యవస్థకే సవాలు చేసినట్టే. అందుకే సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో రూల్ ఆఫ్ లా అనేది భారత రాజ్యాంగపు ప్రాథమిక నిర్మాణంలో భాగమని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయడానికి ఏర్పడుతాయి. అయితే ప్రభుత్వ ప్రతి చర్య కూడా చట్టానికి లోబడే ఉండాలి. కార్యనిర్వాహకశాఖ తనకు నచ్చిన విధంగా చట్టాలను అమలు చేయడం, లేదా కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) ఒక చట్టానికి ప్రత్యామ్నాయం కాదు. అది చట్టానికి లోబడి ఉన్నంత వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది.

భూపరిపాలన విషయంలో శాసనసభ రూపొందించిన రెవెన్యూ చట్టాలు స్పష్టంగా అధికారాలను నిర్దేశిస్తాయి. భూమి యాజమాన్యం, ఆక్రమణ, సర్వే, రికార్డుల సవరణ, స్వాధీనం వంటి అంశాలకు సంబంధించి ఏ శాఖకు ఏ బాధ్యత అనే విషయం చట్టం నిర్ణయిస్తుంది. అలాంటి పరిస్థితిలో ఒక కార్యనిర్వాహక సంస్థ తన పరిధిని దాటి ఇతర శాఖల చట్టబద్ధ అధికారాలను నిర్వీర్యం చేస్తే, అది న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తడం సహజం.

ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ప్రకారం ఒక ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారి ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా, సమగ్రతతో వ్యవహరించాలి. అధికార వినియోగం ఎప్పుడూ చట్టబద్ధమైన పరిమితుల్లోనే ఉండాలి. ప్రభుత్వం ఒక చర్య తీసుకోవాలని చెప్పిందనే కారణంతో చట్టవిరుద్ధమైన ఆదేశాలను అమలు చేయడానికి రూల్స్ అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వాలు మారినప్పుడు కూడా ఆ అధికారులే పనిచేస్తారు. కాబట్టి వారి విధేయత వ్యక్తులకు కాదు; రాజ్యాంగానికి లోబడి ఉండాలి. న్యాయవ్యవస్థ తరచూ చెప్పే ఒక ముఖ్యమైన సూత్రం ఏమిటంటే, అధికారం ఎంత ఎక్కువగా ఉంటే, బాధ్యత కూడా అంత ఎక్కువగా ఉంటుంది. ప్రజల ఆస్తి, నివాసం, జీవనోపాధిపై ప్రభావం చూపే అధికారాన్ని వినియోగించే ప్రతి అధికారి కూడా అత్యంత జాగ్రత్తగా, చట్టబద్ధంగా వ్యవహరించాలి. లేకపోతే ప్రజాస్వామ్యంలో అధికారంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. ఈ మొత్తం పరిణామం నుంచి ప్రభుత్వాలు కూడా ఒక పాఠం నేర్చుకోవాలి. చట్టబద్ధమైన పరిమితుల్లో పనిచేసే అధికారిని ప్రభుత్వం రక్షించడం సహజం. కానీ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన చర్యలను సమర్థించడం, న్యాయవ్యవస్థతో ఘర్షణకు దారితీసే పరిస్థితులను సృష్టించడం ప్రజాస్వామ్య పరిపాలనకు అనుకూలం కాదు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే రాజ్యాంగ వ్యవస్థ బలపడుతుంది. ఈ వ్యవహారంలో చివరికి గుర్తుంచుకోవాల్సిన గొప్ప సత్యం ఒక్కటే.

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వానికి పనిచేస్తారు. కానీ ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాలను అమలు చేయడానికి కాదు, రాజ్యాంగం, చట్టాలు నిర్దేశించిన పరిమితుల్లో ప్రజా పరిపాలన నిర్వహించడానికి పనిచేస్తారు. మంత్రి లేదా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతీ ఆదేశం చట్టబద్ధమని భావించడం సివిల్ సర్వీస్ నైతికత కాదు. చట్టవిరుద్ధమైన ఆదేశాన్ని అమలు చేయకుండా ఉండటమే నిజమైన రాజ్యాంగ విధేయత.జుఇవఎబ్అజవ దీతుఖఅష్త్ర

సుప్రీంకోర్టు సోమేశ్ తివారీ వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (2009) కేసులో ‘అధికార వినియోగం ఎప్పుడూ ప్రజాప్రయోజనానికి అనుగుణంగా ఉండాలి’ అని స్పష్టం చేసింది. ప్రభుత్వ సంస్థలకు చట్టం ఇచ్చిన అధికారాలు ప్రజల హక్కులను రక్షించడానికి మాత్రమే. ప్రజల హక్కులను హరించడానికి కాదు.

ప్రస్తుత పరిణామాలు మరో కీలకమైన ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఏర్పడిన సంస్థకు శాసనసభ రూపొందించిన చట్టాల కంటే ఎక్కువ అధికారం ఎలా ఉంటుంది? ఒక జీవో ద్వారా రెవెన్యూశాఖ, మున్సిపల్, పోలీస్‌శాఖలు, ఇతర చట్టబద్ధ అధికార వ్యవస్థలన్నింటినీ పక్కనపెట్టే విధంగా అధికార కేంద్రీకరణ జరిగితే, అది రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమా? ఈ ప్రశ్నకు సమాధానం చివరికి కోర్టులే చెప్తాయి. కానీ ఈ ప్రశ్న తలెత్తడమే పరిపాలనా వ్యవస్థ ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. రాజకీయ నాయకత్వం కూడా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం చట్టపరమైన పరిమితులను నిర్లక్ష్యం చేయడం చివరికి ప్రభుత్వానికే నష్టం చేస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వం మీద అపారమైన విశ్వాసాన్ని ఉంచింది. అదే సమయంలో న్యాయవ్యవస్థకు రాజ్యాంగ సంరక్షక పాత్రను అప్పగించింది. ఈ రెండు వ్యవస్థలు పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

న్యాయస్థానాలను ధిక్కరించి ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా విజయం సాధించలేదు. చట్టాన్ని అతిక్రమించి ఏ అధికారమూ చిరస్థాయిగా నిలబడలేదు. అందుకే ప్రతి సివిల్ సర్వెంట్ తన కార్యాలయంలో ఒక వాక్యాన్ని రాసి పెట్టుకోవాలి. ‘నా విధేయత వ్యక్తికి కాదు, పదవికి కాదు, ప్రభుత్వానికి కూడా కాదు, నా మొదటి, చివరి విధేయత భారత రాజ్యాంగానికే. ఇష్టారాజ్యం అంటే నడువదు.. రాజ్యాంగమే సర్వోన్నతం. అదే నిజమైన అఖిల భారత సర్వీసుల ఆత్మ. అదే ప్రజాస్వామ్య పరిపాలనకు

# కాక్ రోచ్‌కు నిధులపై ఆరా

**న్యూఢిల్లీ :** కావలసినంత ఆహారం వచ్చింది. డ్రై ఫ్రూట్స్ ఊహించని విధంగా వచ్చాయి. మెడికల్ కిట్లు.. ఫాస్ట్ ఫుడ్.. డ్రింక్స్.. టెంట్లు.. రాళ్లు.. రప్పలు.. ఇవన్నీ ఆకాశరామన్న పంపించినట్టు పరుగులు పెట్టుకుంటూ వచ్చాయి. అసలు ఇవన్నీ ఎవరిచ్చారు.. ఎక్కడి నుంచి వచ్చాయి.. ఇంత ఖర్చు ఎవరు భరించారు.. అసలు ఆ పార్టీకి ఒక రూపం అంటూ లేదు. కనీసం క్షేత్రస్థాయిలో నిర్మాణం లేదు. కార్యకర్తలు లేరు. కేవలం సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రచారం ద్వారానే ఇంతటి ఉద్యమం పుట్టింది. మరి ఈ ఉద్యమం వెనుక ఉన్నది ఎవరు.. ఇప్పుడు ఈ విషయాలను బయట పెట్టే పనిలో పడ్డారు కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు.కాక్రోచ్ జనతా పార్టీ లో అధికార ప్రతినిధిగా సౌరవ్ దాస్ కొనసాగుతున్నారు. ఈయనకు సంబంధించి బ్యాంక్ ఖాతా వివరాలను దర్యాప్తు సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి దిమ్మ తిరిగిపోయే నిజాలు తెలిసిపోయాయి. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవహారంలో అసలు కోణం వేరే ఉందని తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ నాయకులు.. జాతీయ వాదులు అనుమానించినట్టుగానే.. దీని వెనక పెద్ద వ్యవహారం సాగిందని.. విదేశీ శక్తులు ఉన్నాయని ఇప్పుడు తెలుస్తోంది.సౌరవ్ దాస్ ఖాతాలో కొన్ని సంవత్సరాలుగా లక్షల డాలర్లు జమవుతున్నాయి. ఆమధ్య ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చిందని సమాచారం. అయితే ఆ డబ్బులు ఆయన ఖాతాలో పడలేదని తెలుస్తోంది. 16 మిలియన్ డాలర్లను నార్వేజియన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ నో రాడ్ అనే సంస్థ ఇచ్చినట్టు సమాచారం. 2.4 మిలియన్ డాలర్లను లీడ్స్ ఫౌండేషన్ ఇచ్చినట్టు సమాచారం. తొమ్మిది లక్షల డాలర్లను ఓపెన్ సొసైటీ అనే సంస్థ ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ స్థాయిలో డాలర్ల సొమ్ము రావడంతోనే ఉద్యమాన్ని ఈ స్థాయిలో నిర్వహించగలిగారని జాతీయవాదులు ఆరోపిస్తున్నారు. పైగా ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇస్తామని ఒక సంస్థ ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం దర్యాప్తు సంస్థల అధికారులను కలవరపాటుకు గురి చేస్తోంది. ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తులు.. ఇక్కడ ఉద్యమాలకు డబ్బు ఇవ్వడం ఏంటనేది అర్థం కావడం. మరోవైపు బొద్దింకలు ఆందోళనలు చేస్తున్నప్పుడు కెనడా వేదికగా కార్యాలపాలు సాగించే ఖలిస్థాన్ వేర్పాటు వాదులు తెర ముందుకు వచ్చారు. ఇండియాలో ఇదే స్థాయిలో ఆందోళనలు చేస్తే భారీగా డబ్బులు ఇస్తామని ప్రకటించారు. దీనినిబట్టి కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల వెనుక విదేశీ శక్తులు ఉన్నాయని అర్థమవుతోంది.కేవలం డబ్బులు మాత్రమే కాకుండా ఆందోళనలు జరుగుతున్నప్పుడు అక్కడి యువత కోసం భారీగా ఆహారం వచ్చింది. దుస్తులు కూడా వచ్చాయి. ఇక రాళ్లు.. మెడికల్ కిట్లు.. డబ్బుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇదంతా కూడా విదేశీ శక్తుల కుట్ర అని.. వారి మాయలో పడి మన విద్యార్థులు నాశనం కాకుండా ఉండడానికే ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడిందని.. విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించిందని జాతీయ వాదులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రోజుల్లో ఈ విచారణ మరింత వేగవంతంగా సాగితే అసలు నిజాలు బయటికి వస్తాయని.. అప్పుడు ముసుగు వీరులు.. కుట్ర వీరులు.. విదేశీ శక్తుల చేతిలో తొత్తులుగా మారిన వారు బయటపడతారని జాతీయవాదులు చెబుతున్నారు

# విద్యార్థి ఉద్యమం.. ప్రజాస్వామ్య ప్రశ్నకు ప్రతీక

**అణచివేతకు వ్యతిరేకంగా యువత గళం: మాదాసి రామమూర్తి**
**నీట్ వివాదం నుంచి దేశ రాజకీయాలపై కవితాత్మక విమర్శ**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కే ప్రజల బలం అని, ఆ హక్కును అణచివేస్తే ఉద్యమాలు పుట్టుకొస్తాయని ప్రముఖ రచయిత మాదాసి రామమూర్తి పేర్కొన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ, రాజకీయ పరిణామాలు, యువత పోరాటాలపై స్పందిస్తూ ఆయన రాసిన కవితలో ప్రస్తుత పరిస్థితులపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో అవినీతి, అక్రమాలు పెరిగితే దాని ప్రభావం భావి తరాలపై పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వంటి అంశాలు విద్యార్థుల్లో ఆందోళనకు కారణమయ్యాయని, న్యాయం కోసం యువత పోరాట బాట పట్టిందని పేర్కొన్నారు.

### విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం

లాఠీచార్జీలు, నిర్బంధాలు ఎదురైనా విద్యార్థులు వెనక్కి తగ్గకుండా తమ హక్కుల కోసం పోరాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని మాదాసి రామమూర్తి అన్నారు.



దేశ భవిష్యత్తును నిర్మించే యువత తమ భవిష్యత్తు కోసం గొంతెత్తడం సహజమని, వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని పేర్కొన్నారు.

### చరిత్ర స్ఫూర్తితో యువత పోరాటం

సామాజిక సంస్కర్తలు సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్, వీరనారి లక్ష్మీబాయి, భగత్‌సింగ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి యువతలో కనిపిస్తోందని తెలిపారు.

అన్యాయాన్ని ప్రశ్నించడం, హక్కుల కోసం పోరాడడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని అన్నారు.

### ప్రశ్నించే స్వరం ప్రజాస్వామ్యానికి జీవం

ప్రజల సమస్యలపై స్పందించే పాలన అవసరమని, ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. "ప్రశ్న, నిరసన అనేవి ప్రజాస్వామ్యానికి జీవం. అణచివేత ఎక్కడ మొదలవుతుందో అక్కడే తిరుగుబాటు భావం పుడుతుంది" అనే సందేశాన్ని తన రచన ద్వారా వ్యక్తం చేశారు.

# ఉదయ్‌నగర్ క్వార్టర్లలో డ్రైనేజీ కష్టాలు

**వర్షం వస్తే ఇళ్లలోకి మురుగునీరు.. కార్మిక కుటుంబాల అవస్థలు**
**శాశ్వత పరిష్కారం చూపాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని ఉదయ్‌నగర్ సింగరేణి క్వార్టర్లలో డ్రైనేజీ సమస్య కార్మిక కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి క్వార్టర్లలోకి వర్షపు నీరు చేరి నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

351 నుంచి 381 నంబర్ క్వార్టర్లలో నివసిస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ సమస్యతో నిత్యం సతమతమవుతున్నారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో హాలు, బెడ్‌రూమ్‌లు, వంటగదులు నీటితో నిండిపోయాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రంతా నిద్ర లేకుండా గడపాల్సి వచ్చిందని తెలిపారు.

### ఏడాది పొడవునా ఇదే పరిస్థితి

డ్రైనేజీ సమస్య కేవలం వర్షాకాలానికే పరిమితం కాలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఏడాది పొడవునా మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గనుల్లో విధులు నిర్వహించి అలసిపోయి ఇంటికి చేరుకునే కార్మికులకు కనీస విశ్రాంతి కూడా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ సమస్యతో మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### వినతులు ఇచ్చినా ఫలితం లేదు

డ్రైనేజీ సమస్యపై పలుమార్లు సివిల్ అధికారులకు, సింగరేణి యాజమాన్యానికి వివరించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని కాలనీవాసులు ఆరోపించారు.

తాత్కాలిక మరమ్మతులతో సమస్య పరిష్కారం కాదని, మొత్తం డ్రైనేజీ వ్యవస్థను పునఃపరిశీలించి ఆధునీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### పెద్ద పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్

వర్షాకాలం ప్రారంభ దశలోనే పరిస్థితి ఇలా ఉంటే భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని కార్మిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. క్వార్టర్లలో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చోట పెద్ద పైప్‌లైన్లు ఏర్పాటు చేసి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వీర్లపల్లిలో వరద బీభత్సం

**.ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రహరీ గోడ కూలి ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు.**
**బాధితులకు అండగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్.. పరామర్శించిన మనాలి ఠాకూర్**

**అగ్నిధార న్యూస్,( వీర్లపల్లిలో//రామగుండం):**

భారీ వర్షాలకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో వరద పరిస్థితి నెలకొంది. ఆర్ఎఫ్‌సీఎల్ ఫ్యాక్టరీ ప్రహరీ గోడ కూలిపోవడంతో వర్షపు నీరు గ్రామంలోకి చేరి పలు ఇళ్లలోకి ప్రవేశించింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గత రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రహరీ గోడ కూలడంతో ఒక్కసారిగా నీరు ప్రవహించడంతో ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

### అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే

విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని కోరారు.

### బాధిత కుటుంబాలకు భరోసా

ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ వీర్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. వరద ప్రభావిత కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు భోజన ఏర్పాట్లు చేసి, వారికి ధైర్యం చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు

వర్షాకాలంలో తరచూ ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రహరీ గోడల నిర్మాణం, వరద నీటి ప్రవాహ మార్గాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# వర్షం వస్తే వణుకు.. ఇళ్లలోకి చేరుతున్న వరద నీరు

**ప్రణాళిక లేని రోడ్లు, డ్రైనేజీ పనులతో ప్రజలకు ఇబ్బందులు**
**శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు సరైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల నిర్మాణంలో భాగంగా సహజ నీటి ప్రవాహ మార్గాలను పరిగణనలోకి తీసుకోకపోవడం, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్ల నీరు నిలిచిపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ఆస్తి నష్టం.. అనారోగ్య భయం

ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో గృహోపకరణాలు దెబ్బతింటున్నాయని, ఆస్తి నష్టం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలిచిపోయిన మురుగు నీటి కారణంగా దోమలు, దుర్వాసన పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

### అధికారులు స్పందించాలి

ప్రజల సమస్యలను గుర్తించి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను సమగ్ర ప్రణాళికతో చేపట్టి నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



వర్షపు నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన చోట్ల డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత గుమ్మడి కుమార్ స్వామికి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పరామర్శ

**వైద్యుల నుంచి ఆరోగ్య పరిస్థితిపై ఆరా..**
**మెరుగైన వైద్యం అందించాలని సూచన**



**అగ్నిధార న్యూస్ (హైదరాబాద్):**

అస్వస్థతకు గురైన హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి కుమార్ స్వామిని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ గుమ్మడి కుమార్ స్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. గుమ్మడి కుమార్ స్వామి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో మనాలి రాజ్‌ఠాకూర్ పర్యటన



**వరద పరిస్థితుల పరిశీలన.. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం ప్రజల సమస్యలు తెలుసుకున్న మనాలి రాజ్‌ఠాకూర్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

భారీ వర్షాలతో ముంపునకు గురైన ప్రాంతాలను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి రాజ్‌ఠాకూర్ బుధవారం పరిశీలించారు. గోదావరిఖని పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి వరద పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గోదావరిఖని దుర్గానగర్, ఎన్టీపీసీ శాలపల్లి, న్యూ పోరట్‌పల్లి తదితర ముంపు ప్రాంతాలను సందర్శించిన మనాలి రాజ్‌ఠాకూర్ స్థానిక ప్రజలతో మాట్లాడారు. వర్షపు నీటి నిల్వలు, పారిశుద్ధ్య పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

### తక్షణ చర్యలకు ఆదేశాలు

ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలిభారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మనాలి రాజ్‌ఠాకూర్ సూచించారు. ఏవైనా అత్యవసర సమస్యలు ఎదురైతే అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీమతి అరుణశ్రీ, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ని సందర్శించిన జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**



మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ని జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ తనకి చేశారు తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డ్స్ క్రైమ్ రివ్యూ దొంగతనాలు మరియు రోడ్ యాక్సిడెంట్లో సైబర్ క్రైమ్ సీసీటీవీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి పోక్సో చట్టం బాల్య వివాహాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# నంచర్ల రైతు వేదికలో విత్తన మేళాను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండలం నంచర్ల రైతు వేదికలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు విత్తన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ నాయక్ మరియు పీజే టి ఏ యు శాస్త్రవేత్త డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పెసర, మినుములు, నువ్వులు పొద్దుతిరుగుడు, కూరగాయలు పంటలను సాగు చేయడం అనుకూలమని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ విత్తన మేళా కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేందర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వార్డ్ నెంబర్ గువ్వ మాధవులు, రైతులు తిరుమల్ రెడ్డి, బి రాజు, జె అంజి, వెంకటయ్య సత్తయ్య, నరేష్, విత్తన డీలర్లు శ్రీహరి, రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు,మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# చిన్న వర్షానికే చెరువైన పోతారం..!

ప్రధాన రహదారిపై నడుములోతు నీరు..
ప్రజల నిత్యజీవనానికి తీవ్ర అంతరాయం
అధికారుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్థుల ఆగ్రహం
శాశ్వత పరిష్కారం కోరుతూ ఊట్ల శ్రీను డిమాండ్

అగ్ని ధార న్యూస్ ,(ముత్తారం):

మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం పోతారం గ్రామంలో కురిసిన స్వల్ప వర్షానికే ప్రధాన రహదారి జలమయమై గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నడుములోతు వరకు వర్షపు నీరు నిలిచిపోవడంతో పసిపిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, వర్షపు నీటి పారుదలకు శాశ్వత ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రతి వర్షాకాలంలో ఇదే దుస్థితి పునరావృతమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, గ్రామ కార్యదర్శికి, ఎంపీడీఓకు, జిల్లా అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారంలో ఎలాంటి



పురోగతి కనిపించడం లేదని ఆరోపించారు. వర్షపు నీరు ఎక్కువసేపు నిల్వ ఉండటంతో దోమలు విజృంభించి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు గ్రామంలోకి ప్రవేశించలేని పరిస్థితి నెలకొంటోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో గ్రామ పాలకవర్గం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి, ప్రధాన రహదారిపై నిలిచే వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోతారం గ్రామాన్ని వర్షపు నీటి ముప్పు నుంచి కాపాడే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పట్టాభిషేకానికి ఆహ్వానించిన యాగ కమిటీ

ఆహ్వాన పత్రిక అందజేసిన బిచ్చని బాలకృష్ణ సభ్యులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ 91వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి యాగ నిర్వాహకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా యాగం విశిష్టతను వివరించడం జరిగింది. కార్యక్రమానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యాగ కమిటీ సభ్యులు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వాస శేఖర్, మాజీ ఎంపీటీసీ కల్మచర్ల గోపాల్, వాసవి క్లబ్ కార్యదర్శి గుగ్గిళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య శ్రీకృష్ణ కాలచక్రం విశ్వశాంతి మహాయాగం

మహాయగాలు సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకం
చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతులు కాంగ్రెస్ నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91 వ విశ్వ శాంతి మహా యాగ 11 వ రోజు మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు శ్రీ చండీ హోమము పాశుపత శ్రీ సుదర్శన లక్ష్మీనారాయణ సరస్వతి పూజలు శ్రీరామ సరిత సత్యనారాయణ వ్రతములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమశీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దంపతులు,మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ దంపతులు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా హోమము లో పాల్గొని శివునికి అభిషేకం చేసే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం 5 గంటలకు అన్నయ్య సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బేక్కేర బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ లలిత శ్రీకాంత్ రెడ్డి,పాపి శెట్టి శ్రీనివాసులు,గోవిందు కృష్ణయ్య, మనోహర్, రామస్వామి, దారమోని గణేష్,సురేష్, సంతోష్,మధు, యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్ , వెంకటేష్,కుమార్,ఆర్య వైశ్య సంఘం నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన మాజీ మండల అధ్యక్షుడు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హైదారాబాద్ లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రధాన కార్యదర్శికి గుజ్జుల మహేష్ శుభాభినందనలు తెలియజేశారు.



## మార్చాల సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

సర్పంచ్ కృష్ణారెడ్డి దంపతులను సన్మానించిన భక్తులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించి సాయిబాబాకు విశేష అలంకరణ చేశారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి దంపతులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి ప్రత్యేక హారతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువు చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో మంచి విలువలు పెంపొందుతాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించారు. అనంతరం భక్తులు సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టిక సరఫరా చేస్తున్న వాహనం సీజ్





600 కేజీల నల్ల బెల్లం 120 కేజీల పట్టిక స్వాధీనం ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలో భాగంగా విశ్వాసమైన సమాచారం మేరకు వెల్దండ మండల శివారులో వాహన తనిఖీ నిర్వహించగా హైదరాబాద్ బేగంబజార్ గంజి నుండి అక్రమంగా నల్ల బెల్లం మరియు పట్టికను కొనుగోలు చేసి స్కార్పియో వాహనం ఏపీ 20 పి 0549 లో తలకొండపల్లి మండలంలోని మొగిలి తండా కి చెందిన ఇస్లావత్ రాజు మన్ననూరు గ్రామంలో అక్రమంగా నాటు సారా తయారు చేయడానికి తరలిస్తుండగా వాహనం ఆపి తనిఖీలు నిర్వహించగా వాహనంలో 20 బస్తాల నల్లబెల్లం 600 కేజీలు 120 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని నిందితుని అరెస్టు చేసి వాహనం నల్ల బెల్లం పట్టికను సీజ్ చేయడం జరిగింది అని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి సిబ్బంది జనార్దన్ రెడ్డి, ఎక్సైజ్ పోలీసు లు సిద్ధార్థ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్దే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదు సర్వ సభ్య సమావేశంలో సూచనలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీ సర్వ సభ్య సమావేశ మందిరంలో మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి సర్పంచ్ లకు సహకరించాలని లేని యెడల అధికారులపై వేటు వేయాలని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను ఎమ్మెల్యేకు కసిరెడ్డి కి వివరించడం జరిగింది. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో, ఆర్ డి ఓ జనార్ధన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గీత, వ్యవసాయ శాఖ మండల అధికారి సురేష్, డి ఇ బస్వా లింగం, ఈ వో ఆర్ డి గాలి యాదయ్య, అన్ని గ్రామాల సర్పంచ్ లు మార్చాల కృష్ణారెడ్డి, కుర్మిద్ద సర్పంచ్ కృష్ణారెడ్డి,రాజు, ఆంజనేయులు,కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజలకు సూచించిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామ ప్రజలందరూ ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి సూచించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ,ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి గడువు ముగిసేలోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. చివరి వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రక్రియ పూర్తి చేసుకోవడం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సమతావాద మహనీయుల ఆశయ సాధనే లక్ష్యం




గురుపూర్ణిమ సందర్భంగా మహా గురువులకు ఘన నివాళి
బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి
: డా. మార్షల్ దుర్గం నగేష్

అగ్నిధార న్యూస్,(రామగుండం):

సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవతా విలువల స్థాపన కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయుల ఆశయ సాధనే ప్రతి ఒక్కరి ముందున్న లక్ష్యమని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని సమాజానికి మార్గదర్శకులైన మహా గురువులు, సంఘ సంస్కర్తలు, సామాజిక విప్లవ యోధుల చిత్రపటాలకు పూలు సమర్పించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అజ్ఞానాంధకారాన్ని తొలగించి సమాజాన్ని చైతన్యపరిచిన మహనీయుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

### సమానత్వమే మహనీయుల సందేశం

సమ్రాట్ అశోకుడు, గౌతమ బుద్ధుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మ జ్యోతిరావ్ పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అన్నాభావు సాఠే, సంత కబీర్, సంత రవిదాస్, సంత తుకారాం మహారాజ్, సంత జ్ఞానేశ్వర్ మహారాజ్, పెరియార్ ఈ.వి. రామస్వామి, బిర్సా ముండా తదితరులు సమాజానికి నిజమైన గురువులని డా. నగేష్ కొనియాడారు. వారి ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. కుల, మత, వర్గ వివక్షలకు తావులేని సమసమాజ నిర్మాణమే వారి ప్రధాన లక్ష్యమని తెలిపారు.

### యువతలో సామాజిక చైతన్యం అవసరం

మహనీయుల బోధనలను కేవలం స్మరించుకోవడం కాకుండా వాటిని ఆచరణలో పెట్టడమే వారికి అందించే నిజమైన గురు వందనం అని డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు.

"బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహనీయులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి. హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలి. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం యువత ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.

### మహనీయుల సిద్ధాంతాలే పరిష్కారం

దేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక సమస్యలకు మహనీయుల మానవతా దృక్పథం, సమానత్వ సిద్ధాంతాలే సరైన పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

గురుపూర్ణిమ సందర్భంగా సమాజ మార్పు కోసం కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని డా. మార్షల్ దుర్గం నగేష్ కోరారు.

## చిన్న వర్షానికే జలదిగ్బంధంలో గ్రామాలు

33వ డివిజన్ మేర కాలనీ, 2వ డివిజన్ న్యూ పోరటపల్లి ప్రజల అవస్థలు
డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యంతో మోకాళ్ల లోతు నీరు..
అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ మేర కాలనీ, 2వ డివిజన్ న్యూ పోరటపల్లిలో కురిసిన స్వల్ప వర్షానికే రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు మోకాళ్ల లోతు వరకు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీధులన్నీ చెరువులను తలపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే ఇబ్బందిపడ్డారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వచ్చింది. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడం, వర్షపు నీటి పారుదల కోసం సరైన వ్యవస్థ లేకపోవడంతో కాలనీలు నీట మునుగుతున్నాయని పేర్కొంటున్నారు. నీరు ఎక్కువసేపు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు ఇళ్లలోకి చేరితే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రతి వర్షానికి తాత్కాలికంగా నీటిని తొలగించడం కాకుండా 33వ డివిజన్ మేర కాలనీ, 2వ డివిజన్ న్యూ పోరటపల్లిలో సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే కాలువలను శుభ్రపరిచి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ప్రజలకు రక్షణగా ఊరి మధ్యలోనే పోలీసు స్టేషన్ ఉండాలి

గణేష్ రావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన గ్రామ ప్రజలు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వంగూరు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ని శ్రీశైలం రహదారిపై నిర్మించడం కోసం స్థల పరిశీలన చేయడం జరిగింది అని వంగూర్ గ్రామ ప్రజలు, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, ప్రజా సఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు అందరూ బీఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు గణేష్ రావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళు గా మండలంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్ ని ఇప్పుడు తరలించడం ఏంటి అని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది అలాగే మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు వేనెపల్లి గణేష్ రావు మాట్లాడుతూ, ప్రజల మధ్యలో ఉన్న పోలీస్ స్టేషన్ ని ప్రజలకు రక్షణ లేకుండా ఎక్కడో రహదారిపై నిర్మించడం ఏంటని మండిపడ్డరు తక్షణమే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు అనంతరం గ్రామపంచాయతీ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ తో వెళ్లి తహసీల్దార్ మురళిమోహన్ కి మరియు అలాగే గ్రామ పంచాయతీలో సర్పంచ్ పురుగుల యాదయ్య కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, ప్రజలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు , యువజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం,

**విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు**

**శిక్షణా తరగతులను పరిశీలించిన విద్యా అధికారి రమేష్ కుమార్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాథమిక విద్యే బలమైన పునాదని, ఆ దశలో అందించే బోధన నాణ్యతే వారి ఉన్నత విద్యతో పాటు జీవిత విజయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, చదవడం,రాయడంలెక్కించడం వంటి ప్రాథమిక నైపుణ్యాల్లో సంపూర్ణ ప్రావీణ్యం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని డిఇఓ తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపులో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారు చూపే అంకితభావమే విద్యార్థుల అభ్యాస ఫలితాలను నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి హైదరాబాద్ (ఎస్‌సీఆర్టీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో నాణ్యమైన విద్యా ప్రమాణాల అమలు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఎఫ్ఎల్ఎన్. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో అభ్యాస సామర్థ్యాల పెంపు, విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలు, నిరంతర మూల్యాంకనం, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ వంటి అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ముఖా ముఖిగా మాట్లాడి శిక్షణలో బోధిస్తున్న అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో అమలు చేయాల్సిన ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరిచే కార్యాచరణ, ప్రతి విద్యార్థిని అభ్యాసంలో భాగస్వామిని చేసే విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రాథమిక విద్యార్థుల్లో చిన్న వయస్సులోనే మంచి అభ్యాస అలవాట్లు పెంపొందితే వారి భవిష్యత్ విద్యాభ్యాసం మరింత సులభంగా సాగుతుందని తెలిపారు. ముఖ్యంగా చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైన చోట వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. ఒక విద్యార్థి కూడా అభ్యాసంలో వెనుకబడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో ప్రతిరోజూ పఠన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందితే భాషా నైపుణ్యాలు, పదసంపద, భావవ్యక్తీకరణ, అర్థగ్రహణ సామర్థ్యం పెరుగుతాయని, తద్వారా అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పాఠ్యపుస్తకాలతో పాటు అదనపు పఠన సామగ్రిని కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతి తరగతి గదిని విద్యార్థులు ఆనందంగా నేర్చుకునే అభ్యాస కేంద్రంగా తీర్చిదిద్దాలని డీఈఓ తెలిపారు. కేవలం ఉపన్యాస పద్ధతిలో కాకుండా కార్యకలాపాల ఆధారిత బోధన, కథలు, పాటలు, ఆటలు, చిత్రాలు, బొమ్మలు, బోధనా-అభ్యాస సామగ్రి టీ.ఎల్.ఎం. వినియోగం ద్వారా బోధనను ఆసక్తికరంగా మార్చాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా పాల్గొని నేర్చుకునే అవకాశాలు కల్పిస్తే అభ్యాస ఫలితాలు మరింత మెరుగుపడతాయని వివరించారు.ఎస్‌సీఆర్టీ రూపొందించిన శిక్షణా మాడ్యూళ్లను ప్రతి ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న బోధనా పద్ధతులను రోజువారీ బోధనలో వినియోగిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తిచేసేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అదనపు బోధన, ప్రత్యేక తరగతులు, వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించాలని డీఈఓ సూచించారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యాస నైపుణ్యాలను తప్పనిసరిగా సాధించేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఈఓ చెప్పారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యాస ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో ఆచరణలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఉపాధ్యాయులు పర్వతాలు, శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ

**గల్లీ నుంచి ఢిల్లీ వరకు - కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీ ఉద్యమాన్ని విస్తరిస్తాం**

**అగ్నిధార న్యూస్ మహబూబ్‌నగర్,**



దేశవ్యాప్తంగా బీసీల హక్కుల సాధన కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీలను ఏకం చేసి, గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్‌ను బీసీ, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఢిల్లీ, ముంబై, నాగ్‌పూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్‌సర్, గోవా నగరాల్లో మహాసభలు నిర్వహించామని, ఈసారి బెంగళూరులో జరిగే సమావేశానికి దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. జాతి జనగణనలో బీసీ కుల గణన చేపట్టడం, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించడం, జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచడం, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు, డీలిమిటేషన్ అంశాలను ముందుకు తీసుకురావాలని చూస్తోందని పేర్కొంటూ, బీసీలకు రాజకీయ రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా అలాంటి బిల్లులను ఆమోదించకూడదని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ వల్ల బీసీలకు రాజకీయంగా ప్రయోజనం ఉండదని, బీసీల ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి జ్ఞానేశ్వర్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# వాన.. వరదలతో .. ఇబ్బందుల్లో ప్రజలు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపల్లి జిల్లాలోనే కమాన్ పూర్ మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదైంది. కమాన్ పూర్ నుండి గోదావరిఖనికి వెళ్లే ప్రధాన రహదారిలో గల శాలపల్లె, పెంచికల్ పేట్ ల వద్ద గల కలవర్టుల పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో ఇరువైపులా వాహనాల రాకపోకలకు అవరోదంగా మారింది. ఈ రహదారి పై వాహనాల రాకపోకలు సాగకుండా చెట్ల కొమ్మలను రహదారి పై అడ్డుగా వేశారు. సబ్బితం - ఆర్. ఎఫ్. సీ. ఎల్ ప్రధాన రహదారిలో పేరపల్లి - రొంపికుంట గ్రామాల మధ్య కల్వర్ట్ వద్ద బుంగ పడగ తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినప్పటికీ పెద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి నుండి సెంటినరికాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో గల బొక్కల వాగు పై గల కల్వర్ట్ వద్ద వరద నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం క్షలిగింది. కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గల వృక్షం నేలకూలి ఆసుపత్రి భవనం పై పడింది. జూలపల్లి గ్రామంలో పాడాల రాజేశ్వరి శంకరయ్యల ఇల్లు కూలిపోయింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కిష్టంపల్లెలో వరద నీరు ప్రధాన రహదారితో పాటు లోతట్టు గృహాల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గుండారం రిజార్వాయర్ నుండి గల బొక్కల వాగు వరద ఉధృతితో ఉప్పొంగుతూ ప్రవహించింది. జూలపల్లి - గోదావరి ఖని ప్రధాన రహదారిలో ఆదర్శనగర్ ఆదర్శనగర్ వద్ద గల కల్వర్ట్ పై నుండి వరద నీరు రహదారి పైకి చేరుకుని ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

## "జూలపల్లిలో కూలిన ఇల్లు"

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

కమాన్ పూర్ :- గత రెండు రోజులుగా ఎడతెరఫీ లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని జూలపల్లి గ్రామంలోని పడాల రాజేశ్వరి శంకరయ్యల ఇల్లు నెల కూలింది. తృటీలో పెద్ద ప్రమాదం తప్పింది. సంఘటన సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ అక్కడికి చేరుకుని కూలిన ఇంటిని పరిశీలించారు. బాదిత కుటుంబ సభ్యులకు దైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.



# గురు పౌర్ణమి సందర్భంగా గురువుకు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

గురు పౌర్ణమిని పురస్కరించుకుని మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలోని అనియత విద్యా కేంద్రంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువు జమాల్ పూర్ వీరాజీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి గురువుపై తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, తమ జీవితంలో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలను నేర్పిన గురువు జమాల్ పూర్ వీరాజీ సేవలు మరువలేనివని కొనియాడారు. గురువు అందించిన మార్గదర్శకత్వం వల్లే తాము జీవితంలో మంచి స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. గురు పౌర్ణమి కంటే గురువు పట్ల గౌరవం, కృతజ్ఞతను వ్యక్తం చేయడానికి మంచి సందర్భం మరొకటి లేదని అన్నారు.జమాల్పూర్ వీరాజీ మాట్లాడుతూ, తనను గుర్తుంచుకుని ఇంత ప్రేమాభిమానాలతో సన్మానించిన పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయడమే ప్రతి గురువుకు నిజమైన గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. రాజు గౌడ్, వి. బాల్‌రాజ్, జి. చెన్నయ్య, వి. రాములు, వి. చెన్నయ్య, జి. గోపాల్, బి. హన్మయ్య, ఎం. రాములు, ఎం. దస్తయ్య, ఎం. భారతమ్మ, ఎస్. అంజి, జి. రాంచంద్రయ్య (ఆర్మీ), ఎండి. రఫీతో పాటు పూర్వ విద్యార్థులు, పాల్గొని గురువుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికలపై ప్రజల అనుమానాలు తొలగించాలి

**చోరీ జరుగుతుందనే సందేహాలకు తావులేకుండా బ్యాలెట్ విధానం పునరుద్ధరించాలి**

**లేకుంటే మరో ప్రజా ఉద్యమం తప్పదు: సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):**

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నెలకొంటున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం, ప్రభుత్వాలపై ఉందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం మరింత బలపడాలంటే బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంతో పాటు, తమ ఓటు ఎక్కడికి వెళ్లిందనే నమ్మకం కలిగేలా ఎన్నికల విధానం ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో పారదర్శకత కోసం బ్యాలెట్ విధానం వైపు పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### ప్రజాస్వామ్యంపై నమ్మకం నిలబెట్టాలి

డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలస్తంభాలని, ఎన్నికల విధానంపై ప్రజల్లో అనుమానాలు ఏర్పడితే అది దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని అన్నారు.

"ప్రజల ఓటు విలువైనది. ఆ ఓటు లెక్కింపుపై ప్రతి పౌరుడికి పూర్తి విశ్వాసం ఉండాలి. అనుమానాలకు తావులేని విధానం అమలు చేయడం పాలకుల బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.

### సాంకేతికతతో పాటు పారదర్శకత అవసరం

ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంలో భద్రతా ప్రమాణాలు ఉన్నప్పటికీ, ప్రజలలో నెలకొన్న సందేహాలను పూర్తిగా నివృత్తి చేసేలా చర్యలు ఉండాలని ఆయన అన్నారు.

ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు లేవనెత్తుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### నిర్లక్ష్యం చేస్తే ప్రజా ఉద్యమం

ఎన్నికల పారదర్శకత, ప్రజల విశ్వాసం వంటి అంశాలను ప్రభుత్వం, ఎన్నికల సంఘం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద ప్రజా ఉద్యమాలకు దారితీసే అవకాశం ఉందని డా. మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని, ఎన్నికల ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకత సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సుందిళ్లలో భూ వివాదం.. రాజకీయ దుమారం

**ఆరోపణలను ఖండించిన బీఎస్పీ నేత పేగ నరేష్**

**నిరుపేదలకు చేసిన సాయాన్ని వక్రీకరిస్తున్నారని ఆరోపణ**

**అగ్నిధార న్యూస్,(రామగిరి):**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ పరిధిలోని సుందిళ్ల గ్రామంలో భూముల అంశం రాజకీయ చర్చకు దారితీసింది. తనపై వస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సీనియర్ నాయకుడు పేగ నరేష్ ఖండించారు. సామాజిక సేవా కార్యక్రమాలను రాజకీయ కక్షతో వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేగ నరేష్ తనపై వస్తున్న ఆరోపణలపై వివరణ ఇచ్చారు. రజకులు, ఎరుకలి సామాజిక వర్గాలకు చెందిన నిరుపేదలకు మానవతా దృక్పథంతో చేసిన సహాయాన్ని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వివాదంగా మారుస్తున్నారని పేర్కొన్నారు.

### రజకులకు స్థలం ఇవ్వడమే తప్పా?

గ్రామంలోని రజకులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, బట్టలు ఉతికేందుకు అవసరమైన స్థలాన్ని ఇచ్చానని నరేష్ తెలిపారు. అయితే దానిని భూ ఆక్రమణగా చిత్రీకరించడం సరికాదన్నారు.

"నిరుపేదలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో చేసిన సహాయాన్ని కూడా రాజకీయ ఆయుధంగా మార్చడం బాధాకరం" అని ఆయన పేర్కొన్నారు.

### రోడ్డు నిర్మాణ వివాదం నేపథ్యంలోనే ఆరోపణలు

తన భూమి విషయంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించడాన్ని అడ్డుకోవడంతోనే కొందరు తనపై కక్ష పెంచుకున్నారని నరేష్ ఆరోపించారు.

ప్రజా అవసరాల పేరుతో వ్యక్తిగత భూముల విషయంలో నిబంధనలు పాటించాల్సిందేనని, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో తనపై దుష్ప్రచారం మొదలైందని అన్నారు.

### ఎరుకలి కుటుంబాలకు ఆశ్రయం కల్పించా

సుందిళ్ల నరసింహనగర్‌లో సుమారు 20 ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం వచ్చిన ఎరుకలి కుటుంబాలకు తన భూమిలో నివాసం ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించానని పేగ నరేష్ తెలిపారు.ఆ కుటుంబాలకు సంబంధించిన సమస్యపై పోలీస్ స్టేషన్‌లో విచారణ జరిగినప్పుడు కూడా వారికి తానే స్థలం ఇచ్చిన విషయాన్ని స్పష్టం చేశానన్నారు. నిరుపేదలకు అండగా నిలిచిన విషయాన్ని కొందరు వక్రీకరిస్తున్నారని ఆరోపించారు.

### ప్రజలకు వాస్తవాలు తెలుసు

"సుందిళ్ల ప్రజలు నా గురించి పూర్తిగా తెలుసు. ఎప్పుడూ ప్రజల సమస్యలపై స్పందించాను. ఎవరినీ మోసం చేయలేదు. రాజకీయ కుట్రల్లో భాగంగానే నాపై ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరుతున్నాను" అని పేగ నరేష్ అన్నారు.

### భూ అంశంపై కొనసాగుతున్న చర్చ

సుందిళ్ల గ్రామంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. భూములకు సంబంధించిన రికార్డులు, అధికారిక విచారణల ఆధారంగానే వాస్తవాలు తేలాల్సి ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# నంచర్ల రైతు వేదికలో విత్తన మేళాను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి




**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండలం నంచర్ల రైతు వేదికలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు విత్తన మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ నాయక్ మరియు పీజేటి ఏ యు శాస్త్రవేత్త డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పెసర, మినుములు, నువ్వులు పొద్దుతిరుగుడు, కూరగాయలు పంటలను సాగు చేయడం అనుకూలమని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ విత్తన మేళా కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేందర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వార్డ్ నెంబర్ గువ్వ మాధవులు, రైతులు తిరుమల్ రెడ్డి, బి రాజు, జె అంజి, వెంకటయ్య సత్తయ్య, నరేష్, విత్తన డీలర్లు శ్రీహరి, రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు,మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అర్హులకే అందాలు. ... అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీరాములు.

**బ్లాక్ మార్కెటింగ్, రీసైక్లింగ్‌కు తావివ్వొద్దు.**
**జూలై 31లోపు ప్రతి రేషన్ కార్డుదారుడి ఈ కేవైసీ పూర్తి చేయాలి.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూలై-29:

జిల్లాలో ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం అర్హులైన బీపీఎల్ కుటుంబాలు, విద్యాసంస్థలకు మాత్రమే చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుంచి అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని తెలిపారు. ఆహార భద్రతా కార్డులోని ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం, అంత్యోదయ కార్డుకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుకు 10 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 14 మండలాల పరిధిలో 410 చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలు, బ్లాక్ మార్కెటింగ్, రీసైక్లింగ్ జరగకుండా నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను




ఆదేశించారు. జిల్లాలో మొత్తం 2,46,981 రేషన్ కార్డుల ద్వారా 7,17,898 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని, కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మంది లబ్ధిదారులను చేర్చినట్లు తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మూడు నెలల కోటా కింద జిల్లాకు 13,645.968 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం 43 ఫెయిర్ ప్రైస్ షాపుల డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీకి అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుడి ఈ కేవైసీ ప్రక్రియను జూలై 31లోపు శాతం 100 పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 7,16,498 మంది లబ్ధిదారుల్లో 5,89,738 మంది (82.31 శాతం) ఇప్పటికే ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని, మిగిలిన వారందరూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 7,490 మంది అనుమానిత లబ్ధిదారుల్లో 4,894 మంది ధృవీకరణ పూర్తయిందని, మిగిలిన వారి ధృవీకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 62 కేసులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన 31 కేసుల్లో 579.80 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని రూ. 25.89 లక్షల విలువైన నిల్వలను సీజ్ చేసినట్లు, ఎల్పీజీకి సంబంధించిన 31 కేసుల్లో 45 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, పాల్గొన్నారు.

# ఒక్క వానికే మునిగిన రైల్వే బ్రిడ్జి






**కంటి తుడుపు చర్యలు తప్ప పట్టించుకోని అధికారులు.**
**అస్తవ్యస్తంగా అండర్ గ్రౌండ్ నిర్మాణం.**
**ఇబ్బంది పడుతున్న కొత్తపల్లి వాసులు.... మూడు మండలాల ప్రజలు వాహనదారులు.**
**రాకపోకలు బంద్.**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లిజిల్లా

సుబ్బి పెళ్లి వెంకి ప్రాణం మీదికి వచ్చినట్లు ఉంది. ఉన్న గేట్లను ఎత్తివేసి అండర్ గ్రౌండ్ లను నిర్మించడం పెద్దపల్లి జిల్లాలో , ఓదెల, హరిపురం, ఉప్పరపల్లి, కొత్తపల్లి,గ్రామాల పరిధిలో గల రైల్వే ట్రాక్ వద్ద రైల్వే గేట్లను ఎత్తివేసి అండర్ బిడ్జిలను నిర్మించారు. అంతవరకు రైల్వే గేట్లతో తో ఇబ్బంది పడ్డ ప్రజలు తమ ప్రయాణ కష్టాలు తీరుతాయన్నుకున్నారు... కానీ, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించేదాకా తెలవలేదు "పెనం మీద నుంచి పోయిలో పడ్డామని"ప్రజలకి. ఈ నాలుగు అండర్ గ్రౌండ్ నిర్మాణాల వల్ల ఆయా ప్రాంతాల ప్రజల పరిస్థితి గేట్ అవతల, గేట్ ఇవతల అన్నచందంగా తయారైంది. మరి ముఖ్యంగా కొత్తపల్లి అండర్ గ్రౌండ్ విషయానికొస్తే కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండలాల ప్రజలు, రైతులు వ్యాపారస్తులు పెద్దపల్లి జిల్లా ప్రధాన కేంద్రానికి ప్రతినిత్యం తమ తమ అవసరాలకు తప్పనిసరి కొత్తపల్లి అండర్ బ్రిడ్జి నుండే వెళ్లడం ముఖ్యమార్గం. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి అండర్ బ్రిడ్జి నీళ్లతో నిండిపోయింది, రాకపోకలు నిలిచిపోయాయి. గేట్లు మూతపడ్డాయి. . . ఈ దిస్థితికి కారణం అసంపూర్ణంగా నిర్మించి వదిలిన బ్రిడ్జి కారణం అంటున్నారు ప్రజలు. అండర్ బ్రిడ్జికి కాంట్రాక్టర్ సైడ్ వాల్ కట్టకపోవడం వల్ల వ్యవసాయ భూముల నుండి వచ్చిన వరద నీటితో అండర్ గ్రౌండ్ మునిగిపోయింది. దానికి తోడు అండర్ గ్రౌండ్ లో నీరు తోడడానికి ముందు జాగ్రత్త చర్యలు చేపటకపోవడమే, ఈ దుస్థితి కారణము అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత రైల్వే శాఖ అధికారులు అసంపూర్ణంగా ఉన్న పనులను నిర్మించి ప్రజలకు అండర్ గ్రౌండ్ కష్టాలు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణాన్ని జగదేవపూర్‌లోనే చేపట్టాలి

**అర్హులు అయినా పేదలను ఎల్3 లో నుండి ఎల్1 లోకి తీసుకోని రావాలి**
**కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు తక్షణమే పోసిడింగ్స్ ఇవ్వాలి**
**గ్రామాల్లో పెండింగ్ లో ఉన్నా సబ్ ప్లాన్ పనులను వెంటనే పూర్తి చేయాలి**
**మండల పరిషత్ సమీక్ష సమావేశంలో సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు పలు కీలక అంశాలపై అధికారులను ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం దృష్ట్యా ఆయన స్పష్టమైన డిమాండ్లు ఉంచారు.ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణాన్ని జగదేవపూర్‌లోనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జగదేవపూర్ లో ప్రభుత్వం వద్ద 43 ఎకరాల భూమి రెడీగా ఉన్నది అని అన్నారు. ఆ స్థలంలోనే యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తే జగదేవపూర్ చుట్టుపక్కల ఉన్న పేద వర్గాలకు విద్యార్థులకు న్యాయం జరుగుతుందని న్యాయమైన విద్యను అందించడానికి కృషి జరుగుతుందని అన్నారు.స్థానిక ప్రజలకు విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉండాలంటే ఈ నిర్ణయం అవసరమని పేర్కొన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. సబ్ ప్లాన్ నిధుల పనులు పూర్తి చేయకపోవడంతో కాంట్రాక్టర్ల వద్దనే నిధులు ఉన్నాయని అన్నారు.అలాగే, కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు తక్షణమే పోసిడింగ్స్ ఇవ్వాలని అధికారులను కోరారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయడంలో ఆలస్యం చేయకూడదని అన్నారు.ఇంకా, అర్హత ఉన్న పేదలను ఎల్ 3 జాబితా నుండి ఎల్ 1 జాబితాలోకి మార్చాలని ఆయన స్పష్టం చేశారు. దీని ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరుతాయని పేర్కొన్నారు.ఇతర గ్రామ సమస్యలపై కూడా అధికారులను నిలదీసి, త్వరితగతిన పరిష్కారాలు చూపాలని కోరారు

## ఐదేళ్లలో 100 శాతం పెరిగిన బిలీయనర్లు

**న్యూఢిల్లీ :** భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ఒజ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు.కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్‌ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఐటీఆర్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది.

రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారు
2021-22 ఆర్థిక సంవత్సరంలో 142 మంది
2022-23లో 205 మంది
2023-24లో 395 మంది
2024-25లో 415 మంది
2025-26లో 576 మంది

ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది.పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్‌కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి బదులుగా, దేశంలోని అత్యధిక ఆదాయం సంపాదించేవారికి ప్రత్యామ్నాయంగా, రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించే పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను రిటర్న్ డేటాపై ఇది ఆధారపడింది.100 కోట్ల క్లబ్ ఆవిర్భావం ప్రభుత్వానికి ఒక సానుకూల సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఎక్కువ ఆదాయ ప్రకటనలు రావడం వల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు, మూలధన వ్యయాల కోసం ప్రభుత్వానికి మరిన్ని వనరులు సమకూరుతాయి.

## పాపం... సీఎస్...
## గెస్ట్ హౌస్, బంధువుల ఇళ్లలో మకాం...

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత అధికార పదవి అయిన చీఫ్ సెక్రటరీ హోదా ఎంతో గౌరవప్రదమైనది మరియు కీలకమైనది. వివిధ ప్రభుత్వ విభాగాలన్నింటికీ అధిపతిగా వ్యవహరించే సీఎస్, ముఖ్యమంత్రి అందుబాటులో లేనప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను నిర్వహిస్తారు. అయితే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు ప్రస్తుతం అధికారిక నివాసం అందుబాటులో లేకపోవడం సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సుదీర్ఘకాలం కేంద్ర సర్వీసుల్లో సేవలందించిన ఆయనకు హైదరాబాద్ నగరంలో సొంతిల్లు లేదు. దీంతో ఈ నెల 1వ తేదీన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయనకు నివాస ఇబ్బందులు తప్పడం లేదు. మొదట్లో బంధువుల ఇళ్లలో తలదాచుకున్న ఆయన, ప్రస్తుతం లోక్‌భవన్ సమీపంలోని దిల్‌ఖుషా గెస్ట్ హౌజ్‌కు మారువలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని తానై వ్యవహరించే ముఖ్య కార్యదర్శికి సరైన వసతి కరువవడం, తాత్కాలిక గెస్ట్ హౌజ్‌లలో కాలం వెళ్లదీయాల్సి రావడం పరిపాలనా వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.ప్రభుత్వం అధికారికంగా చీఫ్ సెక్రటరీ కోసం హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో ఒక విశాలమైన బంగళాను నిర్మించి కేటాయించింది. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో రాజీవ్‌శర్మ, ఆ తర్వాత ఎస్‌కే జోషి వంటి సీనియర్ అధికారులు ఈ అధికారిక నివాసంలోనే తమ కుటుంబాలతో కలిసి నివసించారు. అయితే ఆ తర్వాత వచ్చిన సోమేశ్ కుమార్ అత్తాపూర్‌లోని తన సొంతింట్లో ఉండగా, శాంతికుమారి ప్రశాసన్ నగర్‌లోని స్వగృహంలో ఉన్నారు. ఆ తరువాత బాధ్యతలు నిర్వర్తించిన రామకృష్ణారావు కూడా ఈ బంగళాను ఉపయోగించలేదు. ఇలా దాదాపు ఐదారేండ్లుగా ఈ అధికారిక క్వార్టర్ ఖాళీగా ఉండటంతో, దాన్ని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసు అవసరాల కోసం వాడుకుంటున్నారు. ప్రస్తుతం ఆ బంగళాలో మంత్రికి సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బంది ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంత్రులందరికీ ప్రత్యేకంగా క్వార్టర్లు కేటాయించినప్పటికీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాటిని తీసుకోకుండా సొంతింట్లో ఉంటున్నారు.మంత్రులకు ప్రభుత్వం నివాస వసతులు కల్పించినప్పటికీ, కేటాయించిన క్వార్టర్లలో కాకుండా ఇతర అధికారిక భవనాలను తమ అవసరాలకు వాడుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుందన్‌బాగ్‌లోని సీఎస్ బంగళా గత ఐదేళ్లుగా ఖాళీగా ఉండటంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దానిని ఆక్రమించుకున్నట్లుగా పరిస్థితి తయారైంది. ప్రస్తుతం సంజయ్ జాజుకు నగరంలో సొంత ఇల్లు లేదని, ఆయన బంధువుల ఇళ్లు, గెస్ట్ హౌస్‌ల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిసినప్పటికీ మంత్రి ఆ భవనాన్ని ఖాళీ చేయకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వంటి అత్యున్నత స్థాయి అధికారిక హోదా ఉన్న వ్యక్తికి సర్కారు బంగళా అందుబాటులో లేకపోవడం కేవలం ఒక గృహ సమస్య మాత్రమే కాదని, ఇది ఒక రకంగా ప్రభుత్వ వ్యవస్థలో నెలకొన్న సమన్వయ లోపానికి నిదర్శనమని సచివాలయ ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. అత్యున్నత అధికారిక హోదా ఉన్న వ్యక్తి నివాసం కోల్పోవడం ప్రభుత్వానికి పరోక్షంగా ఇబ్బందికర పరిణామంగా మారుతోంది.మంత్రులకు మరియు ఉన్నతాధికారులకు ఇళ్ల కేటాయింపుల విషయంలో నేరుగా ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితిని గమనించినప్పుడు, అత్యున్నత అధికారి ఎదుర్కొంటున్న నివాస సమస్యను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి హెడ్‌గా వ్యవహరించే చీఫ్ సెక్రటరీ అవసరాలను గుర్తించి, కుందన్‌బాగ్‌లోని అధికారిక బంగళాను తక్షణమే ఆయనకు కేటాయించాల్సిన బాధ్యత పెద్దల మీద ఉంది. దాదాపు నాలుగు వారాలుగా సీఎస్ ఎక్కడ ఉంటున్నారనే కనీస సమాచారం కూడా చాలామంది ఐఏఎస్ అధికారులకు పూర్తిగా తెలియకపోవడం గమనార్హం. కేవలం తాత్కాలిక బసల మీద ఆధారపడటం వల్ల అధికారిక విధులకు కూడా ఆటంకం కలిగే అవకాశం ఉంది. ఈ అంశంపై ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని, బంగళాను ఖాళీ చేయించి చీఫ్ సెక్రటరీకి అప్పగిస్తారా లేక వేరే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారా అనేది ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ మరియు అధికార వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రధాన విషయంగా మారింది.రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి గుండెకాయ లాంటి సచివాలయంలో చీఫ్ సెక్రటరీ పాత్ర అత్యంత కీలకం. అలాంటి కీలక పదవిలో ఉన్న వ్యక్తికి నగరంలో శాశ్వత నివాసం లేకపోవడం, ప్రభుత్వం కేటాయించిన అధికారిక బంగళా కూడా అన్యాక్రాంతం కావడం పరిపాలనా వైఫల్యానికి అద్దం పడుతోంది. సీఎస్‌కు అఫీషియల్ రెసిడెన్సీ లేకపోవడం వల్ల విదేశీ లేదా అంతరాష్ట్ర ప్రతినిధులు కలిసే సందర్భాల్లోనూ ప్రొటోకాల్ పరమైన ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రజాప్రతినిధుల వ్యక్తిగత క్యాంప్ ఆఫీసులుగా మారడం సరికాదనే అభిప్రాయాలు మేధావి వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ సున్నితమైన అంశాన్ని తీవ్రంగా పరిగణించాలి. సీఎస్ సంజయ్ జాజు ఎదుర్కొంటున్న ఈ గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ఆయన గౌరవానికి తగిన విధంగా అధికారిక బంగళాను వెంటనే ఆయన హ్యాండోవర్ చేసేలా చూడాలి. లేనిపక్షంలో ప్రభుత్వంలో ఉన్నతాధికారుల పట్ల అనుసరిస్తున్న తీరుపై మరింత వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com